ChimataMusic.com
Patha Patala Parnasala

# మనసున మనసై.. బ్రతుకున బ్రతుకై

చిత్రం: డా. చక్రవర్తి (1964)

పాడినవారు: ఘంటసాల

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

గీత రచయిత: శ్రీ శ్రీ

---

పల్లవి:

మనసున మనసై.. బ్రతుకున బ్రతుకై

మనసున మనసై.. బ్రతుకున బ్రతుకై

తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము

మనసున మనసై.. బ్రతుకున బ్రతుకై

తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఆశలు తీరని ఆవేశములో.. ఆశయాలలో.. ఆవేదనలో..

చీకటి మూసిన ఏకాంతములో

తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము

(అరే! ఎప్పుడొచ్చారు?

మీకు తపోభంగము కలిగించామా?

లేదు, నా తపస్సుకి మెచ్చి ఆదిదంపతులు ప్రత్యక్షమయ్యారు.

మరి ఆపేశావేం.. పాడూ

ఆదిదంపతులే అడుగుతుంటే కాదనగలనా.. మాధవీదేవి గారు, మీకభ్యంతరం లేకుంటే కాదనకండి.

బ్రతిమాలించుకోవాలా! ఊ..)

**చరణం 2:**

నిన్ను నిన్నుగా ప్రేమించుటకు.. నీకోసమే కన్నీరు నించుటకు

నిన్ను నిన్నుగా ప్రేమించుటకు.. నీకోసమే కన్నీరు నించుటకు

నేనున్నానని నిండుగ పలికే

తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము

**చరణం 3:**

చెలిమియె కరువై.. వలపే అరుదై

చెదరిన హృదయమే శిలయై పోగా

నీ వ్యధ తెలిసీ నీడగ నిలిచే

తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము

మనసున మనసై.. బ్రతుకున బ్రతుకై

తోడొకరుండిన అదే భాగ్యము.. అదే స్వర్గము

ChimataMusic.com
Patha Patala Parnasala